రా జా స్నో

మొటిమలు లేకుండారేని ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి పెత్తని కురులను పెంచును.

రు 4 లకు గడియారం ఇతరవస్తువులు

పుష్పరాజ్ హెయిర్ ఆయిల్ 4 బుడ్లు రు 4/- కు కొనేవారికి పుచింతంగా ఒక మెడగొలును, 5 సంవత్సరాల గ్యారంటీ కేలుదరియారం లేక ఎన్నైనా పొగడైన టిన్‌టాయ్ రిస్టువాచి, 1 టార్చిలైటు, 1 సేఫ్టిరేజర్ బ్లేడు, 1 బ్రష్, 4 షర్టుగుండీలు, 1 రబ్బరుసంచి, 1 చేతిరుమాలు, 1 సబ్బు, 1 పేపిపిన్, 1 కలము, 1 పెన్సిల్, 1 అత్తరుబుడ్డి యివ్వబడును. ప్యాకింగ్ పోస్టేజి 12 అణాలు. డాబులు ఇంగ్లీషులో వ్రాయాలి.

UNIVERSAL WATCH CO.,
103, Hari Ghosh Street, Calcutta.

COVER FOUNTAIN PEN FREE

A SUN RISE (SURYA KIRN) a wonderful Tonic second to none in the world. If you are weak and run down, try to-day. It will make you a man of true spirit, healthy, strong and full of driving force. SUN RISE is the very best treatment. Price Rs. 4/- per bottle, postage free. Simply to popularise the medicine a "Rover" fountain pen with 14-ct. gold nib (England made) will be given free to the first few purchasers of every town through distribution which we send with medicine. Note:—See the remark of "First purchaser" on the V. P. Parcel so that you may be entitled to get the pen free as above. 'Send order to-day for the medicine as to-morrow may be too late. Such chance comes rare in life. Write in English to:—
THE EUROPEN SCIENCE INSTITUTE & LABORATORIES,
Mohini Bhavan, Ferozepur City (N. I.)
5 (2-69)

ఆతంకనిగ్రహ మాత్రలు

దేనికినియోగపడునో మీకు తెలియునా?

పీర్యనష్టము, అకాలములోనే నీరసము, శక్తిలేక, మానసిక దౌర్బల్యము, గుండెదడ, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటులైన యీమాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి, సంతృప్తినొందుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు 1/4-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బాగ్కుగోడ్డు, బెజవాడ. నీలం & కో, మైన్ రోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యస్. శర్మ, రాజమహేంద్రవరము.

నవయౌవనము

ఆరుపుట్టి, కామశక్తి రమణకళాసిని యుద్దీపనమందు వీర్యమును వృద్ధిపరచి ఎల్లవేళలను దాంపత్యజీవితానందం కల్గించును. ఇబ్బారు రు.1/4- మదనమంజరిఫార్మసీ, 184, కైదాలపురం, మద్రాసు. ఏజంటు —రామన్ మెడికల్ స్టోర్సు, లాలుపుంజీ: కుప్పుస్వామి అండ్ కం., సెయింట్ రోడ్డు. పాలకొల్లు:—బాంజే బ్రదర్సు కంపెనీ. పోనూరు:—శ్రీ మెడికల్ ఎంపోరియము. బళ్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంబిబజారు. తిరుపతి:—త్రివిక్రమ మెడికల్ స్టోర్సు, గంధకోడ. ఉరకొండ .. కట్టు వారాయుర్వేద అండ్ సన్సు.

మదనకామేశ్వర లేహ్యం

మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లిస్రవము, అతిమూత్రము మున్నగు వాటికి బీర్యవృద్ధిని, బలమును, ఇంద్రియపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బీ రు. 2/- వి. పి. 10/- అ. కాగితములకు ఉత్తరము.

పి. శ్రీ. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెద్దదేవి, నెల్లూరు జిల్లా
మదరాసు బ్రాంచి,—7, సిరుమెలిపిచి, జార్జిటౌన్.
పెద్దటాకీస్ ఎదురుగా.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బట్టవ్రాయి


కథ— ప్రతిజ్ఞ —'రావు'

పాముమంత్రంలోనూ, పాముల్ని తన చెప్పుచేతల్లో వుంచుకుని ఆడించడంలోనూ పాముల సరయ్యకున్న పేరు ప్రతిష్ఠలు మరెవ్వరికీ లేవు. ఎంత ఘోర విషసర్పాలైనా అతనూ చూసేసరికి తల వంచుకుని దాసానుదాసులై పోతాయి.

అతనికీర్తి దేశ మంతా వ్యాపించింది. అతని సామర్థ్యాన్నిగూర్చి జనులు అనేక చిత్రవిచిత్రమైన కథలు చెప్పుకుంటారు.

సరయ్య యీ వృత్తిల్లో సంపన్నుడైనాడు. పెద్ద భవంతి కట్టాడు. బాగా బలిశాడు. బొజ్జకూడా పెరిగింది. అతగాడు కిప్పుడు సిల్కు బట్టలు తప్ప నూలుబట్టలు కట్టనేకట్టడు. తనంతవాడు లేడనే గర్వం బాగా కలిగింది. తనకంటె తక్కువవాళ్లని సరయ్య తన పొడుగాటి ముక్కుతోనే తప్ప కళ్లతో చూడనన్నా చూడడు. అందులోనూ ముసలయ్యంటే అతనికి మరీ లొక్కువ.

ముసలయ్య, సరయ్యయింటిపక్కనే వున్నాడు తన చిన్న గుడిసెలో. అతనూ సరయ్యలాగే పాములవాడే; మంచి మంత్రగాడుకూడానూ. కాని అదృష్టం లేదు. దరిద్రం. అతడిని పిక్కుతింటూ వుంది. అతనికున్న ఆస్తి తన శక్తీ, పాములపెట్టెలూ, పన్నెండేళ్ల వయస్సుగల కొడుకు గంగూ మాత్రమే.

తలవని తలంపుగా రాజుగారికి వేసకాలమంతా నెత్రి పుట్టింది. పాములవాళ్లందరికీ పాములని ఆడించడంలో ఒక పెద్ద పోటీ పందెం పెట్టించాడాయన! అందులో నెగ్గినవాడికి వాడు మెయ్యగలిగినంత బంగారం బహుమానంగా యివ్వడానికిన్నీ నిశ్చయించాడు.

సరయ్యకి లెక్కలేనంత డబ్బు వుంది. బంగారంకోసం కాకపోయినా, తన్ను మించినవా డెవ్వడూ లేడని చూపడంకోసం అతను పోటీపందెంకి నిలవదలచాడు.

'ఏం గంగూ! నాకు అదృష్టం వుందేమో, ఎవరు చెప్పగలరు? వస్తే బహుమానం రాకూడదూ! నేనున్నా సరయ్య లాంటి ఘనమైన మంత్రగాడికేనా!' అని అన్నాడు ముసలయ్య తన కొడుకుతో.

'నువ్వు అదినిరాంటేకూడా గొప్పవాడవని నా అభిప్రాయం! సరయ్యకి సగుకు తక్కువ! బడాయి ఎక్కువ! అంతేకాదు. యిప్పుడు అతనికి బొజ్జ బాగా పెరిగింది. గొంతికిలా కూర్చోనన్నాలేదు, మంత్రం వెయ్యడానికి! గొంతికిలా కూచోకపోతే మంత్రం పారదుకదూ, నాన్నా!' అన్నాడు గంగు వుత్సాహంతో.

'ఏమీ పారదు. గొంతికిలా కూచోడమే మంత్రానికి ముఖ్యం. నాకరేలే బాగా, గొంతికిలా కూచునేవాడు ఎవడేనా వున్నాడేమో, చూపు, చూదాం.' అన్నాడు ముసలయ్య.

ముసలయ్యకూడా పోటీపందెంకి నిలవదలచాడు. ఈ శుభసమాచారం సరయ్యకు తెలిసి పడింది. అతను ముసలయ్య గుడిసె దగ్గిరికి వచ్చి ఆసంగతి నిజమా! అని అతన్ని అడిగాడు.

'నుమ్మాటికీ నిజం.' అన్నాడు ముసలయ్య.

'హహ్హహ్హా!' అని నవ్వాడు సరయ్య.

'ఎందు కలా నవ్వుతున్నావ్?'

సరయ్య మరీ నవ్వాడు.

'నీ వుద్దేశ మేమిటో చెప్పు.'

సరయ్య హి హ్హీ హ్హీ హ్హీ అంటూ కడుపు పెక్కిలెయ్యేటట్టు నవ్వసాగాడు.

'ఏమిటీ వాలకం!'

'నేను నవ్వలేక చచ్చిపోతున్నా నిప్పుడు. అప్పుడు అందరూ నవ్వలేక చచ్చిపోతారు!' అన్నాడు సరయ్య.

ముసలయ్యకి యెక్కడలేని కోపమూ వచ్చింది. 'నువ్వేనా ఏం మహా నెలగబెట్టేవాడివి! మేం పోటీకి నిలవకూడదా? నేను తప్పకుండా నెగ్గుతాను.' అన్నాడు ముసలయ్య.

'మా అయ్య బహుమానాన్ని పొందితీరుతాడు' అన్నాడు గంగు అతిశయంతో.

'నువ్వు నిలువమనేది నాకు నవ్వులాటగా వుంది. నాకేకాదు-అందరికీన్నీ- నువ్వు నెగ్గడమనేది—' అని సరయ్య అంటూ వుండగానే, ముసలయ్య 'నోరుముయ్యి, అరుపు పలక్క! నేను నెగ్గగపోతే మరెవరు నెగ్గుతారో చూస్తాను గదూ! ఇక అధికప్రసంగం చెయ్యక దయచెయ్యి' అన్నాడు రౌద్రంతో.

సరయ్య మాటేమీ ఆడకుండా వెళ్లిపోయాడు.

కొద్దిరోజుల్లోనే పందెపుదినం వచ్చింది. రాజుగారి భవనానికి ఎదురుగా వున్న మైదానం జనంతో కిటకిటలాడుతూవుంది.

గంగూ, ముసలయ్యకూడా వచ్చారు. పరదేశం తీర్చి రాజుమహల్లో కూర్చున్న దేశదేశాల రాజుల్నీ, ప్రజల్నీ చూడడంతోటే ముసలయ్య కొంతి గాభరాపడ్డాడు. 'నేను జయం పొందగలుగుతానా? లేదా?' అని పెల్లి గానుగంగుకే వినబడేటట్టు అనుకున్నాడు.

'ధైర్యంగా వుండయ్యా! నువ్వు. నీకు తప్పకుండా సర్వత్రా లభిస్తుందనే నానమ్మకం. సరయ్యకూడా నువ్వు నెగ్గుతావనే అనుకుంటున్నాడు.' అని గంగు అతనికి ధైర్యం చెప్పాడు.

ఆలోచన వుంది. అతను భయపడే అప్పుడు నీ దగ్గిరికి వచ్చాడు, నిన్ను పోటీకి నిలవకుండా చెయ్యాలనీ' అన్నాడు గంగు నవ్వుతూ.

'అతను భయపడే మన దగ్గిరికి వచ్చేడం ఏమిటి, గంగూ!'

'తప్పకుండా. అతను హీ హీ హీ అనడంలేదూ! మనుషులు భయపడినప్పుడేగదూ అలా అంటారు మరి!'

పోటీపందెం ప్రారంభం కాగానే - ముసలయ్య బంగారం వున్న పంచీపేపు చూసి, అది యెంతమాత్రమూ తనకి దక్కదని అధైర్యపడ్డాడు. ఒక్కరొక్కరే మంత్రాలు వేసి పాముల్ని ఆడించారు. అలాంటి అద్భుతశక్తిని తాను చూపలేనని అతనికి బాగా తెలుసును.

అందరికీ తరవాత ముసలయ్య పేరూ, ఆ తరవాత ప్రసిద్ధుడు కాబట్టి సరయ్య పేరూ లిస్టులో వున్నాయి. కాబట్టి చాలా సేపయితేగాని ముసలయ్యకి పిలుపు రాలేదు.

పేరు పిలవగానే ముసలయ్య తన పాముల్ని మంత్రించడానికీ, ఆడించడానికీ సిద్ధమయ్యాడు. అతను పిలవగా పెట్టెలోంచి ఒకపామే బయటకు వచ్చింది. ఒక్కసారి బుస్సనుని అది మళ్లీ పెట్టెలోకి పోయి పడుకుంది. ముసలయ్య ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. అతను మొగం చిన్నబుచ్చుకుని, తన పెట్టెల్ని కట్టి వెనక్కి పోయాడు. ప్రజలంతా గట్టిగా నవ్వారు. పాపం! ముసలయ్య తల వంచుకున్నాడు. 'పోతే పోనీలయ్యా! సరయ్య పాములుకూడా యిలాగే అయితే కాకూడదూ?' అన్నాడు గంగు మెల్లిగా.

సరయ్య సగర్వంగా తన పాముల పెట్టెలతో రంగంలోకి దిగాడు. అన్ని పాములూ, అతని చెప్పు చేతల్లో వెలిగాయి! వాటిని తన యిచ్చవచ్చినట్టు తిప్పి, అతను అద్భుతంగా ఆడించాడు. అంతసేపూకూడా ప్రజలు సంతోషంతో విపరీతంగా గోల చేశారు. అతను పూర్తి చేసేసరికి, సద్దు అణిగింది.

రాజుగారు పరమానందభరితులయ్యారు. రాజుగారు కదల్చడానికిన్నీ కష్టమైన బంగారపు పంచిని సరయ్యకి బహుమానం చేశారు.

సరయ్య ఆనందంతో పొంగిపొయ్యాడు; శరీరాన్నీ మరిచిపొయ్యాడు. అతని కన్నులు ఆకాశంవేపూ; పాదములుక్కూడి పోయిన పందెగాండ్ల వేపూ చూస్తున్నాయి, సగర్వంగా.

'ఇది-అరవై ఆరో పందెంలో నే గెలవడం' అన్నాడతను.

'గొప్ప సంగతి!' అన్నాడు గంగు.

'ఈ ప్రపంచం అంతట్లోనే నేనే గొప్ప మంత్రగాడి నని గట్టిగా చెప్పగలను,'

ప్రజలు చప్పట్లు చరిచారు.

'హోహోహో!' అన్నాడు గంగు.

'ఏపామున్నా సరే — చిన్నదికానీంకి - పెద్దదికానీంకి! నామంత్రానికి లొంగనిది వుండదు.'

'ఎంత ఆశ్చర్యం!' అన్నది ప్రజ.

'అబద్ధం!' అనుకున్నాడు గంగు.

'ఎవరన్నా సరే-వారు, ఏపామునన్నా తెచ్చి, దాన్ని నేను లొంగతీసుకోలేనని రుజువు చేసినయెడల-యీబంగారపుపంచిని-యిలాగే వారికి యిచ్చివేస్తాను. ఇది నా ప్రతిజ్ఞ!' అన్నాడు సరయ్య గంభీరంగా.

ఎవ్వరూ కదల్లేదు.

గంగుమాత్రం తనజేబులోంచి ఒక చిన్న కర్రపెట్టెని తీసి, దాని మూత విప్పి అతని యెదట పెట్టేడు. లోపల వొక నాగపాముంది! 'దీన్ని మంత్రించు' అన్నాడు గంగు.

ముసలయ్య చకితుడైనాడు.

ప్రజ లందరూ నవ్వారు.

రాజు చిరునవ్వు నవ్వాడు.

'దాన్ని అవతల తీసి పారెయ్యి! అది పాముకాదు-పురుగు.' అన్నాడు సరయ్య.

'పామూ పురుగుజాతే. ఇదీ పురుగే. ఇది పాముకూడానూ. ఇది నాపాముకాదూ! ఓహోహో గర్వపోతా! దీన్ని మంత్రించి, ఆడించు, చూద్దాం!' అన్నాడు గంగు. దాన్ని మంత్రించమన్నారు జనం!

'సరయ్యా! దాన్ని మంత్రించు. ఏ పామన్నా సరే అనీ, అది చిన్నదయినా బొద్దేదనీ నువ్వు చెప్పలేవూ?' అన్నారు రాజుగారు.

'ప్రభువులారా చిత్తగించాలి. ఇది పామే పురుగు' అన్నాడు సరయ్య వినయంతో.

'ఇది పురుగా? పాముకాదా? హహ్హహ్హా! పాము లన్నీ పురుగులే!' అన్నారు రాజుగారు.

సరయ్య మొగం చిట్లించుకున్నాడు. రాజుగారియెదుట 'నేను మంత్రించను' అని సాహసించి అనలేకపోయ్యాడు. సలుపైపులూ చూడబడాగాడు, తల గోక్కుంటూ.

'మంత్రించవేం!' అనే అభిప్రాయంగా గంగు అతనివేపు చూశాడు.

తన శక్తి నంతా ఉపయోగించి సరయ్య ఎన్నలేంతాలయినా పడ్డాడు. వానపాము కదలలేదు, మెదలలేదు. 'నేను ఓడిపోయాను. ఈ అబ్బాయే గెలిచాడు' అంటూ సరయ్య ఆ బంగారపుపంచీ గంగు? అప్పగించాడు.

ప్రజలు ఆనందంగా గోలచేశారు. రాజు నిర్మువ్వు నవ్వాడు సంతోషంతో. ముసలయ్య గంగుపాయంతో బంగారపు పంచీని భుజానికి ఎక్కుకున్నాడు.

ఇంటికి వెళ్లాక 'నే చెప్పలేదంయ్యా. నువ్వే వెళుతావని!' అన్నాడు గంగు ముసలయ్యతో.

పాపం సరయ్య యింటిపక్కనే సరయ్యతనంతని మించిన ధనంతని కట్టి కున్నాడు. మిగిలిన డబ్బుతో హాయిగా కాలం గడుపుకున్నాడు.

వాళ్లిద్దరూ పూర్తిలేక సరయ్య చూడనూ లేకపొయ్యాడు. అతనికి పిచ్చెత్తి యెక్కడికో పోయేడు. మళ్ళ తిరిగిరాలేదు.

గ్రహస్థితి—

రవి, బుధులు (కన్యా, తులల్లో), కుజుడు (తుల), శుక్రుడు (తులవృశ్చికాల్లో) గురువు (సింహం), శని (మకరం), చంద్రుడు కన్యా, తులా, వృశ్చికాల్లో)

ధరలు

రవి, కుజులు తులయందునూ, శుక్రుడు వృశ్చికమునందునూ, నిస్సారక్షేత్రమున చంద్రుడు (గురువుతో చేరియూ) శని మీనరాశిని పొందుటచే స్వప్నసంకర్షణ సూత్రము కలదగును. వ్యాపారస్థులు దురుద్దేశ్యములు గలిగి యుందురు. జాగ్రత్త అవసరము.

పట్టు, ప్రత్తి, జాపిల్లా, నూలు, వస్త్రాలు

17 నుండి కుజ, శుక్రపరివర్తనము మంచి చేరమూ లాభమునే సూచించుచున్నది. వ్యాపారమాంద్యము హెచ్చును. నూలూ, వస్త్రాలూ క్రయవిక్రయములు 18 నుండి తగ్గును.

వెండి – బంగారాలు

చలామణీ అస్థిరముగా నుండును.

పాటాలు

20, 21 చలామణీ తగ్గునూచనలు గలవు.

ధాన్యములు – ఆహారవస్తువులు

వర్షభంగముచేత సలుప్రదేశములయందు పొట్టుధాన్యములకు కనులూ హెచ్చును. నూనెలూ, నూనెదినుసు పప్పులూ కొంత ప్రోత్సాహము పొందును. మసాలాదినుసులు నిలిచియుండును.

ముహూర్తములు

20 శుక్ర, అనూరాధ. రాత్రి 4 గంటలకు వివాహములకు రహితం.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 20 లోపుగనే ముఖ్యకార్యక్రమం ముగించుకోవడం అవసరం. 15,16 కోర్టువ్యవహారాలు-పరిష్కారాలూ, వ్రాతలూ మంచిఫలితం ఇవ్వగలవు. 17,18,19 ల్లో వృత్తిఉద్యమాలు సానుకూలతచే సుఖ్యులను చూడడానికీ, ప్రయాణానికీ అనుకూలం. బంధుమిత్రులను కలవడం, శుభాహ్వానం, విందుభోజనం కలిగేసూచన లున్నవి. 20,21 ల్లో వ్యాపారవాకిళ్లల్లో జాగ్రత్త అవసరం. పిత్తవాతాధిక్యతవల్ల ఆరోగ్యభంగం.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు. రోహిణి, మృగశిర 2 పాదాలు)

ఈవారంలో 17 నుండికానీ మీ యత్నకార్యాలు నిర్విఘ్నంగా సాగవు. వృత్తి ఉద్యమాలు యథాతథంగా ఉంటవి. కుటుంబంలో భార్యాబిడ్డల ఆరోగ్యస్థితి మేలుగా ఉంటుంది. వారాంతంలో ప్రయాణం, శుభప్రస్తావనలూ, 17,18,19 ల్లో పరిష్కారాలూ, నూతనయత్నం, వ్రాతలూ మంచిఫలితం ఇవ్వగలవు. మొత్తం మీద కొంత ఆవేశంతో వ్యాపారఉద్యమాలు సాగించగలుగుతారు. విలాసవిహారాలవైపు మనస్సు నిలిచియుంటుంది.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 19 వరకూ ముఖ్యకార్యక్రమం వెనుకబడుతుంది. 15-16 ల్లో ప్రయాణంవల్లా, వృత్తి ఉద్యమ, కుటుంబపరిస్థితుల్లో కొంత క్రమ కలిగినే చూచన లున్నవి. 17-18-19 ల్లో మన స్థితియే యుండదు. అనవసరవ్యవహారాల్లో ప్రవేశించడం లేక గోట పొయ్యేదానికి గొడ్డలి ప్రయోగించ తలచడం కలుగవచ్చు. వారాంతము మూతం యత్నం, శుభప్రస్తావనలూ, పరిష్కారాలూ, వ్రాతలూ మంచిఫలితం ఇవ్వగలవు. మిత్రుల ఆదరణము హెచ్చుతుంది.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో 17 నుండి మీరు మీ వృత్తి ఉద్యమ వ్యాపారాదుల్లో ఎంతైనా జాగ్రత్త వహించడం అవసరం. మనస్సుకూ, శరీరానికీ, శ్రమ కలిగించే వ్యవహార పరిశ్రమల్లో జోక్యం కలిగించుకొనకండి. సారస్వత పరిశోధనలూ, రచనలూ మంచిఫలితం ఇవ్వగలవు. ముఖ్యమైన వ్రాతలూ, పరిష్కారాలూ, కోర్టు రాజీలూ ప్రస్తుతం ఆపుకొంటేనే మేలు. మీ ధైర్య స్థైర్యాలను పరీక్షించే కాలం లిది.

సింహం (మఘ. పుబ్బ. ఉత్తర 1 పాదం)

ఈవారంలో లగ్నాధిపతి నీచవక్రతి అయినా భాగ్య రాజ్యాధిపతుల బలంవల్ల పరిస్థితులు జాగ్రత్తతో సద్దుబాటులగుతాయి.

వ్రాతలూ, పరిష్కారాలూ, ప్రయాణం 17 - 18 - 19 ల్లో ముగించడం అవసరం. వృత్తిఉద్యమాలూ, ఉద్యోగ వాకిళ్లూ యథాతథంగా ఉంటవి. కుటుంబంలో సోదరులతో తగాదాలు కలిగి, వారికి ఆరోగ్య భంగంవల్ల శ్రమ కాని కలుగవచ్చు. 15, 16 పారపాట్లు. వృథాఖర్చు. 18 శుభవార్త.

కన్య (ఉత్తర. 2, 3, 4 పాదాలు. హస్త. చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో మధ్య 17, 18, 19 ల్లో కొంత ఆటంకం, కాలయాపనా కలిగినా శ్రమతో వారాంతం లోపుగా ముఖ్య కార్యక్రమం ముగించ కలుగుతారు. ప్రయాణం, పరిష్కారాలేవీ అనుకున్నట్లు అనుకూలించే సూచనలులేవు. వారాంతంలో బంధువు మిత్రులను చూడడం, శుభ ప్రస్తావనలూ కలుగుతవి. వినోదాలకు ఖర్చు హెచ్చుతుంది. 21. శుభవార్త.

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి. విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 17 నుండి లగ్నద్వితీయాధిపతుల పరివర్తనం, భాగ్యాలాభాధిపతుల లగ్నంలో, వృత్తి ఉద్యమాల్లో ఉద్యోగ వాకిళ్లలో అనుకూలమార్గాన్ని సూచిస్తారు. రవికి నీచసంబంధంవల్ల మీరు మీ ఊహలను కార్యక్రమంలో ఉంచడానికి కొంత సాహసం చూపవలసి యుంటుంది. ప్రయాణ, పరిష్కారాలు 17, 18, 19 ల్లో ముగించండి. విలాస విహారాలకూ, కళాభివృద్ధికీ ఖర్చులు కలుగుతవి. 20, 21 కొంత మానం అవసరం.

వృశ్చికం (విశాఖ 4 పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో 16, 17, 18 ల్లో తప్పు కార్యక్రమం యథాప్రకారం సాగుతుంది ప్రయాణం, పరిష్కారాలూ, వ్రాతలూ వైదీల్లోమాత్రం ఆపడం మంచిది. 17 నుండి శుక్రచలనం శుభప్రస్తావనలకు అవకాశం కలిగిస్తుంది. వ్యాపారఉద్యమాల్లో ప్రత్యేకపడ అనుకూలమార్గాన్ని సూచిస్తుంది. గమనింపాంది. వారాంతంలో శుభవార్త, బంధుమిత్రులవల్ల సంతోషం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో 17 నుండి శుక్రచారం లాభంలో గ్రహబలం, మీపరిస్థితుల్లో కొంత అనుకూలమార్పును సూచిస్తుంది. ముఖ్య కార్యక్రమానికీ, వారాంతంలో విలాసవిహారాలవల్లా, ప్రయాణక్రమంవల్లా కొంత ఆటంకం కలుగవచ్చు. వ్యాపారాదుల్లో తనుపోతో ముందుకుపోవడం అవసరం. 20,21 ల్లో ముఖ్యకార్యక్రమానికి ఆటంకాలు కలుగవచ్చు, ముందుగా ముగించండి.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు. శ్రవణం, ధనిష్ఠ 1, 2, పాదాలు.)

ఈవారంలో భాగ్యాధిపతి రాజ్యంలో, రాజ్యలాభాధిపతుల పరివర్తనం ప్రోత్సాహకరం. 17 నుండి కార్యక్రమం నిర్విఘ్నంగా నెరవేరుతుంది. పరిష్కారాలకూ, ప్రయాణానికీ, 20, 21 తేదీలు మేలు 15, 16 ల్లో ఇరుగుపొరుగులతో అభిప్రాయభేదాలకూ, నౌకర్లతో వివాదానికీ, మనోనిస్పృహకు వీలుంటుంది. స్థైర్యలేమిని తెలిపెట్టగల్గు. 20 శుభవార్త.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు.)

ఈవారంలో భాగ్యరాజ్యాధిపతుల పరివర్తనం ప్రోత్సాహకరం. అభివృద్ధి ప్రయత్నాలు నెరవేరే సూచనలు కన్పించవలవు 19 వరకు కార్యక్రమానికి అడుగడుగుకూ ఆటంకాలు కలుగుతవి. ప్రయాణ పరిష్కారాలు 20, 21 ల్లో లాభకరం. మొత్తం మీ శ్రమకు తగినప్రతిఫలం త్వరలో అందుతుంది. సందేహించక ముందుకు పొండి.

మీనం (పూర్వభాద్ర, 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈవారంలో బుధ, శుక్ర, రవివారాలు మీపరిస్థితుల్లో కొంత అనుకూలమార్పులు కలిగించకపోవు. అవసరమైన వ్రాతలూ, పరిష్కారాలూ, ముఖ్యకార్యానికి 17 నుండి ఆటంకం కలిగించవచ్చు. ఆధ్యాత్మికవిచారానికీ, గోపములను గ్రహించి సవరించుకోడానికి ఇది మంచిసమయం. వృత్తివ్యాపారాలూ, పరిష్కారాలూ 17, 16 ల్లో బాగుకరం. కొంత ఆరోగ్యభంగానికి వీలుంటుంది. ఆహారవిహారాల్లో జాగ్రత్త, నియమం అవసరం.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 1/12/- నవగ్రహ పరికరణయంత్రము రు. 3-8-0 లు పంపితే దేవుని సోమేశం కర్మ, కోకినాడ.


TONSO-CURE (Regd.)
(ఆపరేషన్ అవసరములేదు.)

గళగ్రంథులు అనువ్యాధి యీకాలములో తరుచుగా పుట్టుచున్నది. దీనికి అనవసరముగా ఆపరేషన్ చేయించి దేహారోగ్యమును పాడుచేసుకొనుచున్నారు. టాన్సిల్సు అనునవి మనశరీరములోనుండు రక్తమునందుగల అపరిశుద్ధ పదార్థమును శుభ్రపరచుటకున్నూ, బయటనుండి పైడుపదార్థములు లోనికి చొరకుండ చేయుటకును ఏర్పడిన అత్యావశ్యకమైన గ్రంథులు. ఆగ్రంథులు మనశరీరములోనుండు అనారోగ్యమువలన వృద్ధిపొందును. వానిని కోసివేయక ఎట్టికారణములచే నవి వృద్ధిపొందినవో అట్టివ్యాధికి ఔషధము వాడిన వృద్ధిపొందిన టాన్సిల్సుతిగ్గి, వలన కలిగిన యితరవ్యాధులనుకూడ నిస్సంశయముగా మాన్పి పుష్టినిచ్చును. వేనకు వేలుకుదిర్చి యోగ్యతాపత్రికలు పొందియున్నాము. అనేకమంది డాక్టర్లచే వాడబడుచున్నది.

వివరములకు నేడే వ్రాయుడు. వాడువిధానము సీసాపై నుండును.

శ్రీ చెన్నకేశవ ఆయుర్వేదఫార్మసీ, రాబర్టుసన్ వేట, మచిలీపట్నం.
శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు దొరుకుచోటు.

విశ్వాసము పురిగొల్పు యథార్థసంగతులు

ఇరవది మూడవ త్రైవార్షిక అంచనా నివేదికవల్ల

మరణముల అనుభవములో మంచి అభివృద్ధి

ఖర్చుల ధామాయిషాలో తగ్గుదల గోచరించినవి

కంపెనీ అప్పులను 8% వడ్డీ చొప్పున అంచనా వేయగా

త్రైవార్షికానికి నికరలాభాలు రూ. 1,50,88,092

అందువల్ల పాలసీదారుల రిజర్వులు రూ. 54 లక్షలకు పెరిగినవి.

డిక్లేరు చేయబడిన బోనసులు { పూర్తి జీవిత పాలసీలకు రూ. 1000 లకు సంవత్సరానికి రూ. 12-8-0. ఎండోమెంటు అస్యూరెన్సుపాలసీలక్రింద రు. 1000 లకు సంవత్సరానికి రూ. 10-0-0 లు.

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.

స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి. జి.టి. మద్రాసు. లక్ష్మీనిలయం, మెయిన్ రోడు, విశాఖపట్టణము.

NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్ రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,

225, హారిసన్ రోడ్, కలకత్తా.

సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బొదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.

మద్రాసుబ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,
నెం. 8, గోడవున్ వీధి, జి. టి., మదరాసు.

225, Harrison Rd, Calcutta.

Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.

1. "పైరెక్సిల్" మలేరియా అన్నితవస్థలందును (ప్రైఫాయిడ్‌జ్వరము) అన్నిజ్వరములను పోగొట్టును.
రర 10 బిళ్లలు రు. 1-4-0. 25 బిళ్లలు రు. 2-14-0.

2. "పి.ఎస్.ఆర్ 3" బలమునకు ధాతుపుష్టికి, కామశక్తికి యుక్తమైన మందు, వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్య జీవితానందము కలిగించును. ఇది పురుషులకు మాత్రమే.
రర 25 బిళ్లలు రు. 7.8-0.

3. "అమియోపిల్" పాండురోగమునకును (రక్తక్షీణతకును) నిస్సత్తువనకు అమోఘమైన మందు.
రర 20 బిళ్లలు రు. 1-14-0.

4. "కలోకిల్" అన్నివికసురైన దద్దులకు దివ్యౌషధము. ఇవి పొడి దద్దులు (ముజుపట్టు) అతిశీఘ్రము కమరుదద్దులను, గుండెదద్దులను వెంటనే తగ్గించును. కలదద్దు. పార్శ్వపుదద్దులకునూ వెంటనే తగ్గించును.
రర 12 బిళ్లలు రు. 0-8-0.

For terms and conditions apply:—
THE RESEARCH INDIAN MEDICAL INSTITUTE, LTD:,
103, Armenian Street,
G. T., MADRAS.

మధుమేహము, అతిమూత్రము

మూత్రపుచుడుకు, మంట, శుక్లస్రవము, పాదెగ్గు, రక్తహీనత, నోటిపూత మొదలగు మేహవ్యాధులను నిర్మూలించుటకు మా

శతపుర కృష్ణాభ్రక భస్మం

శ్రేష్ఠమని కొనియాడబడుచున్నది. గర్భిణులకూడ దీనిని వచ్చును, అనుపానము, పథ్యముమందుతో తెలుపబడును. 20 దినములకు 1 తూ॥ రు. 4/-, పోస్టుఖర్చు 12 అ. ప్రత్యేకం.

చరకాశ్రమము, 92 పట్నంబజారు : : గుంటూరు.

ఏజంటులు:-పార్వతీపురం(వి.జి.) డాక్టర్. వి. వరయదులుగారు; చెరువుపాడు; బిజిలి మెడికల్ స్టోర్సు, ఒకగోలు; యూనియన్ మెడికల్ స్టోర్సు : : గార్లదిన్నె; శ్రీనాథకోటేశ్వర మెడికల్ స్టోర్సు.

శతమూలికాదిలేహ్యము

లోహాభ్రకసింధూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కు